ఆత్మహత్యలే దిక్కయితయి..

కాంగ్రెస్‌ను రైతులను పగబట్టింది. సంతోషంగా ఎవ్వరుం చేసుకుంటుంటే కండ్లు మండించుకుంటున్నది. ధరణి ఎత్తేసి, కౌలుదారు కాలమ్ వచ్చి, రైతుబంధు ఆగిపోతే భూములు ధరలు దిగుతయి.

భూములను దేకేటోళ్లే ఉండరు. ఇపుడున్న ధరలతో రెండెకరాల భూమి ఉన్న రైతు ఎంతో ధైర్యంగా ఉంటున్నడు. కానీ కాంగ్రెస్ వస్తే పదెకరాల రైతు కూడా బిక్కుబిక్కు మంటూ ఉండాల్సిందే. భూముల ధరలు ఎక్కువగా ఉండడంతోనే రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు ఆగినయి. ఇపుడు ధరలు పతనమైతే తిరిగి ఆత్మహత్యలు మొదలవుతయి. ఇంకా ధరణిపోతే రైతు బతుకే ఆగమైపోతది. దళారుల రాజ్యమే వస్తది. గతంలో రెవెన్యూ వ్యవస్థతో రికార్డుల్లో చాలా అవకతవకలు జరిగేయి. ఎంతో మంది రైతులు బాధలు పడ్డరు. వాటిని సరిచేసుకోవడానికి ఎమ్మార్వో కార్యాలయం చుట్టు ప్రదక్షిణలు చేసినా సరికాకపోయేవి. రోజులు తరబడి పట్వారీలను కలుసుడానికే సరిపోయేది. పని అంతా ఖరాబు అయ్యేది. ఇప్పుడు రైతులకు ఇబ్బందులు లేకుండా ఉంది. బీఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే రైతులకు మేలు జరుగుతుంది.

- బొమ్మెనవేణి లింగయ్య, రైతు ధరూర్

ధరణిని తీసేస్తే మళ్లీ కష్టాలే..

గత ప్రభుత్వాల పాలనలో భూమి రికార్డుల బాధలు అన్నీ ఇన్నీ కావు. పహాణీల్లో తప్పులు, పేరు మార్చాడి కోసం మండల ఆఫీసుల చుట్టూ నెలల తరబడి తిరిగేది. వీఆర్వో, ఆర్‌ఐకి ఎంతో కొంత ముట్టజెప్పనిదే పనులయ్యేటివి కావు. మేం ఎవ్వరుం చేసుకో వన్నా..? అధికారుల చుట్టూ తిరుగన్నా అర్థంకాకపోతుండె. కేసీఆర్ సారు వచ్చిన తర్వాత మా భూములకు భద్రత ఏర్పడింది. ధరణి పోర్టల్ తెచ్చి రైతుల బాధలు తీర్చిండు. అప్పట్ల రైతుల భూములు రైతులకు తెల్వకుండనే ఇంకొకరి పేర్ల మీదికి మారుతుండె. కానీ ఇప్పుడు అట్ట కాకుండా సర్వ హక్కులు మాకే ఉన్నయి. మేం వేలిముద్ర పెట్టినదే ఇంకొకరి పేరుమీదికి మారనే మారది. అట్లాంటి ధరణిని కాంగ్రెసోళ్లు తీసేస్తామంటున్నరు. మళ్లీ పాత కథే అయితది. పటేల్, పట్వారి వ్యవస్థ మాకు వద్దు.

- కుంభం వీరారెడ్డి, రైతు, పూడూర్, కొడిమ్యాల మండలం, జగిత్యాల జిల్లా

కౌలు ఒప్పంద చట్టం తేస్తే ఇబ్బందులే

కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ రైతును ఆగం చేయాలని చూస్తుంది. అప్పుడు ఏండ్ల కొద్ది పాలించి నాశనం పట్టించింది. ఇప్పుడు కౌలు ఒప్పంద చట్టం తెస్తామంటున్నది. రెవెన్యూ రికార్డుల్లో పాత కాలం నాటి అన్ని కాలంలు పెడతామని అంటుంది. అట్లా అయితే మాకు, వాళ్లకు పంచాయితీ పెట్టినట్టే. ఏండ్ల కొద్ది దున్నుకొని భూమి వాళ్లదే అనే అవకాశం ఉంటుంది. దీని ద్వారా లేని సమస్యలు కొనితెచ్చుకున్నట్టు అయితది. భూములకు రక్షణ ఉండదు. వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను తీసుకొచ్చి రైతుల వద్ద లంచాలకు పీఠంచాలని కాంగ్రెస్ చూస్తుంది. మాకు భూమాత పోర్టల్ వద్దు. ధరణి పోర్టలే బాగుంది. అప్పటి బాధలు ఇప్పుడు లేవు.

- భూక్య రూప్లా నాయక్, రైతు, గంగరాం తండా, కొడిమ్యాల, జగిత్యాల జిల్లా

ధరణితో చింత లేకుంట ఉన్నం..

బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ ద్వారా భూ సమస్యలన్నీ తగ్గిపోయినయి. ఇప్పుడే చింత లేకుంట ఉన్నం. అప్పట్ల అధికారులు ఒకరి పేరు మీద ఉన్న భూమిని మరొకరి పేరు మీద రాసి ఆగం చేసేటోళ్లు. ఊళ్లే ఎప్పుడూ పంచాయితీలు నడుస్తుండె. కానీ తెలంగాణ వచ్చిన తర్వాత తెచ్చిన ధరణితో బాధలు తీరినయి. భరోసాగా ఉన్నం. ఇంత మంచిగ ఉన్న ధరణిని రద్దు చేస్తామని కాంగ్రెస్ అంటోంది. ఏదో భూమాతను తెస్తామంటోంది. ఎందుకు మళ్లీ మా రైతుల మధ్య తాకులాటలు పెట్టడానికా..? మళ్లీ వీఆర్వోలు, అధికారుల చుట్టూ తిరిగి తిరిగి చచ్చిపోయేతందుకా..? వాళ్ల పాలనలో ఎంత గోసపడ్డమో.. మాకు తెలుసు. మాకు ధరణి కావాల్సిందే. కేసీఆర్‌కే మా మద్దతు తెలుపుతాం. ఆయన్నే గెలిపించుకుంటం.

- గుగులోత్ రాజ్యా నాయక్ రైతు గంగరాంతాండ గ్రామం కొడిమ్యాల మండలం, జగిత్యాల జిల్లా

మాకు ధరణే కావాలి..

ఏండ్ల కొద్ది భూమి రికార్డులు సరిగ్గా లేక ఆఫీసుల చుట్టు తిరిగితిరిగి ఆగమైనం. ఎవ్వరూ పట్టించుకోలే. నాడు ఆఫీసర్లదే రాజ్యం. వాళ్లు అడిగినంత ఇయ్యాల్సిందే. లేదంటే పనికాక పోతుండె. ఇప్పుడు కాంగ్రెస్ ధరణి తీసేస్తాం అంటే ఊరుకునేదోడు ఎవ్వడూ లేడు. రికార్డుల్లో గతంలో ఉన్నట్టు పట్టేదారు, అనుభవదారు, మాన్యందారు కాలమ్స్ పెడితే మళ్లీ కథ మొదటికే వస్తది. మళ్లీ భూ సమస్యలు వచ్చి పడుతయి. గతంలో పట్టేదారు, అనుభవదారులను ఆసరాగా చేసుకొని వీఆర్వోలు లంచాలు తీసుకొని రికార్డులను తారుమారు చేసేవారు. దీనిపై ఊళ్లే ఎపుడూ పంచాయితీలు అయ్యేటివి. అలాంటి రోజులు మాకు వద్దు.

- గద్దం నర్సయ్య రైతు పూడూర్ కొడిమ్యాల మండలం, జగిత్యాల జిల్లా

రాబంధులకు రాష్ట్రాన్ని అప్పగించం

తొమ్మిదేళ్లుగా వ్యవసాయం సంతోషంగా చేసుకుంటున్నం. ఎలాంటి సమస్యలు లేకుండా పండుగలా పనులు సాగుతున్నయి. తెలంగాణ ప్రభుత్వం హయాంలో ఎరువులు, కరెంటు, ధాన్యం విక్రయానికి ఎలాంటి ఇబ్బంది లేదు. అలాంటిది ఇప్పుడు, ధరణి ఎత్తేస్తాం, మూడు గంటల కరెంటు ఇస్తాం అని వచ్చేటోళ్లకు ఎట్లా ఓటు వేస్తాం. పూర్తి స్థాయిలో కరెంటు కష్టాలు లేకుండా చూసింది కేసీఆర్ సారు. ఆలాంటి సారు రాష్ట్రం పచ్చగా ఉండాలనే చూస్తుండం. ఇలాంటి సమయంలో రాబందులకు రాష్ట్రం అప్పగించి ఎలా సంతోషంగా ఉంటం. కాంగ్రెస్ అచ్చేది లేదు.. సచ్చేది లేదు.



- సల్ల కిష్టయ్య, రైతు, అల్లనూర్(తిమ్మాపూర్)

కాంగ్రెసోళ్లకు గుణపాఠం చెప్తం

ఎవ్వసం చేసేటోళ్లకు తెలుస్తది కరెంటు ఎంత అవసరమో. మండిమీద మడి బతికోనికే తెలుస్తది ఎన్ని గంటల కరెంటుకు ఎంత పారుతదని. మూడు గంటల కరెంటిత్తమని అంటర..? ఎట్లా అంటరు. చూస్తా, చూస్తా ఇంత మాటున్న కాంగ్రెసుకు ఎట్ల ఓటేత్తం. వేసేదే లేదు. గుణపాఠం చెబుతం. మూడు గంటల కరెంటుతోటి గుంట కూడా పారది. ఎండకాలంలా పాలానికి పోయే కాల్వ కూడా సాగది. ఇప్పుడిస్తున్న బీఆర్ఎస్ 24గంటలిత్తంది గదా. మీకేం మంట. ఎందుకింత మా మీద కోపం. మేం మంచిగ బతకద్దే ఏంది. రైతుల ను రాత్రుళ్లు కరెంటిచ్చి సంపుతరా ఏంది. బాయిల కాడ పండుడద్దు. మిమ్మల్ని గెలిపించుడూ వద్దు. ఇంకా ధరణిని మారుత్తరట. ఎందుకో చెప్పాలే. మళ్ల ఊర్లల్ల లొల్లులు, కొట్లాటలు కావల్నా. ధరణితో ఇప్పుడు మంచిగున్నం. ఎవని భూమి వాళ్లకు బుక్కుల్లోకెక్కింది. ధరణి మారిస్తే బ్రోకర్ల రాజ్యమైతది. ఇవన్నీ మాకెందుకు. అసలు మిమ్మల్ని గెలిపియ్యకుండే సాలుగదా.

-పాద్దుటూరి మోహన్‌రెడ్డి, రైతు, పెద్దంపల్లి(జమ్మికుంట)

తిన్న రేవు తల్వాలె

- మంచి చేసినోళ్లను మేం మర్లిపాం
- నలభై ఏండ్ల కాంగ్రెస్ పాలన.. పదేండ్ల బీఆర్ఎస్ పాలన చూసినం
- నాడు అరిగోస పడ్డం.. నేడు సంబురంగా ఉన్నం
- కేసీఆర్‌తోనే మా జీవితాలు బాగుపడ్డయ్
- మాకు అండగా నిలిచిన ఆయన వెంటే ఉంటం
- స్వచ్ఛం చేసిన జిల్లా రైతులు

జగిత్యాల, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ) : నాటి పాలనలో కుదేలైన ఎవ్వసాన్ని పండుగలా చేసి, రైతును వెన్నుదన్నుగా నిలిచింది రైతుబిడ్డ ముఖ్యమంత్రి కేసీఆరేనని కర్షకులు కొనియాడుతున్నారు. పదేండ్లలోనే 24గంటల కరెంట్, సాగునీరు, రైతుబంధు ఇచ్చి ఆసరా అయ్యారని, ధరణి పోర్టల్ తెచ్చి భూములకు భద్రత కల్పించారని ప్రశంసిస్తున్నారు. నాడు అరిగోస పెట్టిన కాంగ్రెస్ ఇప్పుడు మళ్లీ ఆగం చేయాలని చూస్తున్నదని ఆందోళన చెందుతున్నారు. తెలంగాణ రాక ముందు దుర్భర పరిస్థితులు అనుభవించామని, ఆ నాడు వ్యవసాయరంగం పూర్తిగా ఆగమైందని నాటి రోజులను గుర్తు చేస్తున్నారు. కరెంట్ ఆరుగంటలని చెప్పినా మూడు గంటలు కూడా వచ్చేది కాదని, అది ఎప్పుడొచ్చేదో ఎప్పుడు పోయేదో కూడా తెలిసేది కాదని, అచ్చే కరెంట్ కోసం పొద్దంతా పడిగాపులు కాసేవని, రాత్రి పూట పొలాల వద్దకు ఎంతో మంది రైతులు విషకీటకాలు కుట్టో.. కరెంట్ షాక్‌లతోనో చనిపోయారని, ఆ రోజులు మళ్లీ రావద్దని తల్లుకున్నారు. గోదావరి జలాలు సముద్రం పాలైనా చుక్క నీటిని ఒడిసిపట్టలేదని, సాగు నీటి వసతి లేక పంటలు ఎండుతున్నా.. భూములు బీళ్లుగా మారుతున్నా పట్టించుకోలేదని మండిపడుతున్నారు. చివరకు అప్పుల్లో చిక్కుకున్నా, ఆ అప్పుల బారి నుంచి బయటపడలేక ఆత్మహత్యలు చేసుకున్నా.. వలస బాట పట్టినా.. కుటుంబాలు రోడ్డున పడినా కనీసం సాయం అందలేదని, ఇంకా ఆ రోజులు కండ్ల ముందే ఉన్నాయని యాది చేసుకున్నారు. నాడు భూములకు రక్షణ ఉండేది కాదని, ఎప్పుడు గొడవలే ఉండేవని, దళారు లదే రాజ్యం నడిచేదని వివరిస్తున్నారు. లంచాలు ఇవ్వనిదే ఏ పని అయ్యేది కాదని, యజమానులకు తెలియకుండానే రికార్డులు తారుమారు చేసే పరిస్థితి ఉండేదని, ఏ రికార్డులు మార్పిన ఆసలైన వారికి తెలిసేది కాదంటున్నారు. రిజిస్ట్రేషన్ కావాలన్నా రోజులు పట్టేదని, పట్టాలు కావాలంటే ఆఫీసుల చుట్టు తిరగాల్సి వచ్చేదని, భూ తగాదాలతో పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగి దుస్థితి ఉండేదని వాపోతున్నారు. కానీ, స్వరాష్ట్రంలో పరిస్థితులన్నీ మారాయని, అన్నదాతలకు మంచి రోజులు వచ్చాయని హర్ష వ్యక్తం చేస్తున్నారు. ఉద్యమ సమయంలో రైతుల కష్టాలను కండ్లారా చూసిన కేసీఆర్ సీఎం అయిన తర్వాత ఎవ్వసం బాగుపడిందని చెబుతున్నారు. 24గంటల నాణ్యమైన కరెంట్ వస్తున్నదని, ప్రాజెక్టుల నిర్మాణంతో పుష్కలంగా జలాలు వస్తున్నాయని, పంటలు మంచిగా పండుతున్నాయని, రైతుబంధుతో పంట పెట్టుబడి కష్టాలు తీరాయని సంతోష పడుతున్నారు. రైతు ఎలా చనిపోయినా రైతు బీమా కింద సాయం అందిస్తూ కుటుంబా లకు ఆసరా అవుతున్నారని అంటున్నారు. ఇంకా ధరణి పోర్టల్ తెచ్చి వ్యవసాయ భూములకు రక్షణ కల్పించి వివాదాలు లేకుండా చేశారని, నిమిషాల్లోనే భూములు రిజిస్ట్రేషన్ అవుతున్నాయని, పత్రాలు ఇంటికే వస్తున్నాయని చెబుతున్నారు. భూమి వివరాలన్నీ ఆన్‌లైన్‌లో ఉంటున్నాయని, క్షణాల్లో తెలుసుకోవచ్చని, అలాగే యజమానికి తెలియకుండా భూమి ఎట్లి పరిస్థితుల్లో ఇతరుల పేరుపైకి మారదని స్పష్టం చేస్తున్నారు. రైతులం దరూ మంచిగున్న సమయంలో కాంగ్రెస్ నాయకులు కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. నలభై ఏండ్ల పాలనలో తమ బాధలు ఎన్నడూ పట్టించుకోలేదని, పైగా అరిగోసపెట్టిందని మండిపడుతున్నారు. ఇప్పుడొచ్చి మూడు గంటల కరెంటే సరిపోతుందని, అది ఎలా సాధ్యమంటే 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలని, రైతు బంధు దుబారా అని, ధరణిని బంగాళా ఖాతంలో వేస్తామంటూ పూటకో మాట మాట్లాడుతూ పరేషాన్ చేస్తున్నారని ఆగ్రహించారు. వాళ్లను నమ్మితే మళ్లీ పాత రోజులే వస్తాయని, కారు చీకట్లు కమ్ముకుంటాయని, ఉచిత కరెంట్ పోతుందని అన్నదాతల బతుకులు ఆగమవుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధరణి రద్దయితే పాత వ్యవస్థ వస్తుందని, ప్రశాంతంగా ఉన్న పల్లెల్లో భూ సమస్యలు, కొట్లాటలు మొదలవుతాయని భయపడుతున్నారు. అందుకే కాంగ్రెస్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ రానివ్వద్దని, కరెంట్, సీళ్లకు ఏమాత్రం లేకుండా చేసిన కేసీఆర్ వెంటే తాముంటామని చెబుతున్నారు. అన్నదాతలు తిన్న రేవు మరువరని, తమకు మేలు చేసిన కేసీఆర్‌కు అండగా ఉంటారని స్పష్టం చేస్తున్నారు.

తహసీల్ ఆఫీసు చుట్టూ తిరగాల్సి వస్తది

ధరణి పోర్టల్‌తో రైతులకు ఎంతో మేలు జరుగుతున్నది. స్లాట్ బుక్ చేసిన వెంటనే తహసీల్ ఆఫీసులో భూమి రిజిస్ట్రేషన్ చేసి మ్యుటేషన్, పాసు పుస్తకం ఇస్తున్నరు. కాంగ్రెస్ నాయకులు భూమాత పోర్టల్ తీసుకువస్తే పాత పద్ధతిలో పట్వారీ, గిర్దవార్లు, తహసీల్ ఆఫీసు చుట్టూ తిరగాల్సి వస్తది. భూములకు భద్రత కూడా ఉండదు. ఒకరి భూమి మరొకరి పేరుపై మారుస్తరు. కాంగ్రెస్ నాయకులకు అవగాహన లేకుండా మాట్లాడుతున్నరు.

-సోమిరెడ్డి మునిరెడ్డి, జాఫ్లానగర్, (కరీంనగర్ రూరల్ మండలం)

లంచం ఇస్తేనే పట్టాలు పాస్‌బుక్కులు వచ్చేవి

తెలంగాణ ప్రభుత్వం ధరణి తీసుకువచ్చినప్పటి నుంచి రైతులకు ఎలాంటి కష్టాలు లేవు. అంతకుముందు పట్వారీ వ్యవస్థ ఉన్నప్పుడు భూములు పట్టాలు కావాలంటే ఏండ్ల తరబడి తిరిగేవాళ్లం. పట్టాలు అయినంక పాస్‌బుక్‌లు ఇవ్వకపోయేది. లంచం ఇస్తేనే పట్టాలు పాస్ బుక్‌లు వచ్చేవి. కానీ, ధరణి వచ్చినప్పటి నుంచి ఎలాంటి కష్టాలు లేకుండా ఒక్క రోజులోనే పట్టా అవుతుంది. పాత పాస్ బుక్ ఉంటే వెంటనే పట్టాచేసుకున్న సర్వేనంబర్‌ను ఎక్కిస్తున్నరు. (ప్రొసీడింగ్ కాపీ ఇస్తున్నారు. కొత్త పాస్ బుక్ కావాంటే వారం లేక పది రోజుల్లో పోస్టుల్లోనే ఇంటికి వస్తున్నాయి. కాంగ్రెస్ వాళ్లు పాత పట్వారీ వ్యవస్థ తీసుకువస్తామంటే ఊరుకునే ప్రసక్తేలేదు.

-కాసర్ల సుధాకర్‌రెడ్డి, కందుగుల, రైతు (పూజారాబాద్ రూరల్)

కాంగ్రెసోళ్లను నమ్మితే.. రైతు ఆత్మహత్యలు పెరుగతయి

కాంగ్రెసోళ్లు రైతుబంధు భూ యజమానికి, కౌలు రైతుకు ఎవరికన్నా ఒకరికి ఇస్తమంటున్రు. ఇద్దరికీ ఇస్తమంటలేరు. అంటే మళ్ల భూ యజమాని, కౌలు రైతు కొట్టుక చావాల్ను. కౌలురైతుకే రైతుబంధు ఇస్తమంటే భూ యజమాని ఒప్పుకోడు. గట్టిగ మాట్లాడితే భూమి కౌలుకే ఇయ్యనని, పడావు ఉంచుకుంట అంటడు. అప్పుడు కౌలు రైతులకు భూమి కౌలుకు దొరకక ఆగమైతడు. కాంగ్రెసోళ్లు మూడు గంటల కరెంటే అంటున్రు. ఆ కరెంట్‌తోని ఎవ్వసం సాగుతదా.. ఒక మడి అయిన పారుతదా. ఇట్లయితే కౌలు రైతు కౌలు కట్టలేని పరిస్థితి వస్తది. మళ్ల రైతు ఆత్మహత్యలు పెరుగతయి. కాంగ్రెసోళ్ల మాటలు వింటే.. ఎవ్వసం సాగక రైతులు అడ్డమీద కూలీలవుతరు. రైతులు సల్లగుంటే కాంగ్రెసోళ్ల కండ్లు మండుతున్నట్లు ఉన్నయి. అందుకే గిసొంటి గతర లేపే మాటలు మాట్లాడుతున్రు. మా రైతులెవరూ కాంగ్రెసును అసలు నమ్మరు. నమ్మితే నట్టేట మునుగుడే. కేసీఆర్ సార్ వచ్చినంక 24 గంటల నాణ్యమైన కరెంట్ మంచిగా ఉంటుంది. రైతు బంధు వస్తుంది. నీల్లు వచ్చినయి. మా రైతులకు ఇంతకన్నా ఇంకా ఏం కావాలి. అందుకే మళ్ల మేం కేసీఆర్ సారుకే ఓటేస్తం. మల్ల ఆయనే సీఎం అవుతడు.

- పెండ్యాల శ్రీమతి, మహిళా రైతు, చెర్లభూత్కూర్ (కరీంనగర్ రూరల్)

నాటి ఇబ్బందులు గుర్తుకు వస్తే కండ్ల పాన్ల నీళ్లు వస్తయే

ధరణి వచ్చినంక మా భూములు భద్రంగా ఉన్నయ్. ఇదివరకు వీఆర్వోలు ఇష్టం వచ్చినట్లు ఒకరి భూములు ఇంకొకరి పైరు మీది మార్చేవారు. దీంతో గొడవలు జరిగేవి. పోలీసు కేసులయ్యేవి. ఎంతో మంది జైలు పాలైన రోజులు కూడా ఉన్నాయి. భూమి పట్టాల గురించి రైతులు పడ్డ ఇబ్బందులు గుర్తుకు వస్తే కండ్ల పాన్ల నీళ్లు వస్తయ్. రైతులకు వరంలా ఉన్న ధరణి తీసేస్తమంటున్న కాంగ్రెసోళ్లకు తగిన గుణపాఠం తప్పదు. అలాంటిది ఇప్పుడు ధరణితో ఆ సమస్యలు తొలగిపోయినయ్. దాన్ని కాంగ్రెసోళ్లు తొలగిస్తే మంటే ఊరుకుంటమా. బీఆర్ఎస్ సర్కార్ రైతులకు చేసిన మేలును మరుస్తమా?.

- రావుల వెంకట్‌రెడ్డి, కందుగుల, రైతు (పూజారాబాద్ రూరల్)

మళ్లీ రైతు ఆత్మహత్యలు తప్పవు

24 గంటల కరెంటుతోని పంటలు మంచిగ పండుతున్నయి. గత బడ్జెట్‌లో మా భూముల ధరలు కూడా బాగా పెరిగాయి. రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలతో మాకు కేసీఆర్ కొండంత అండగా నిలిచారు. అయితే ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ ఇస్తున్న హామీలు వ్యవసాయాన్ని ఆగం చేసేలా ఉన్నాయి. అధికారంలోకి వస్తే ధరణి తీసేస్తామని, మూడు గంటల కరెంటు, 10 హెచ్‌పీల మోటర్లు, కౌలుదారుకు కాలమ్, కౌలు ఒప్పందాన్ని చట్టబద్ధం చేస్తామంటూ అవగాహన లేకుండా మాట్లాడుతుండ్రు. ధరణి తీసేస్తే రైతు భూములకు భద్రత ఉండదు. మూడు గంటల కరెంటు ఇస్తే పాలం ఏ మూలకు తడుస్తుందో తెల్వదు. 10 హెచ్‌పీల మోటర్లు నడిస్తే మా బోరుబావిలో నీళ్లు ఇంకిపోతయి. చిన్న చిన్న ఉద్యోగాలు చేసుకునే వారు భూములను బీడు పోయినా సరే కానీ కౌలుకు ఇవ్వరు. అప్పుడు సాగు విస్తీర్ణం తగ్గుతుంది. గతంలో రైతులు పడ్డ బాధలన్నీ మళ్లీ పడేలా చేస్తున్నారు. కరెంటు సరిగా ఇవ్వకపోతే నీళ్ల పారకమే ఉండదు. పంటలు ఎండిపోయి రైతు ఆత్మహత్యలు మళ్లీ మొదలవుతయి. పంటలు పండకపోతే భూముల ధరలు పడిపోతాయి. అసలు కాంగ్రెస్‌ను నమ్ముకుంటే వ్యవసాయం సర్వనాశనం అవుతుంది.

- సార మోహన్‌రెడ్డి, రైతు, జగ్గసాగర్, మెట్‌పల్లి మండలం, జగిత్యాల జిల్లా

3గంటల కరంటైతే సాగు తగ్గుతది

గతంలో కాంగ్రెస్ పాలనలో ఇచ్చిన కరెంటుతో రైతులు ఎంత గానో నష్టపోయిన్రు. పంటలు పండక, నీళ్లు రాక ఆగమైన్రు. కేసీఆర్ వచ్చిన తర్వాతనే రైతుల మొఖాలు తెల్లబడుతున్నయి. ఇప్పుడు ఎవ్వసానికి 24 గంటలు వద్దు.. మూడు గంటలే చాలని అంటున్నరు. ఎట్ల సరిపోతది. మళ్లీ 10 హెచ్‌పీ మోటర్లు అంటున్రు. అంత పెద్ద మోటర్లు ఎవరు కొన్నిస్తరు. కాంగ్రెసోళ్ల పిచ్చి చేష్టలతో ఎవ్వసం ఆగమైతది. సాగు విస్తీర్ణం తగ్గిపోతుంది. భూముల ధరలు కూడా పడిపోతయి. ఎవ్వసం కష్టమైతది. మళ్ల భూయజమానులకు, కౌలు రైతులకు ఎవరికి ఒకరికే రైతుబంధు ఇస్తమని రేవంత్‌రెడ్డి చెబుతుండు. దీంతో ఇద్దరి మధ్య పంచాయితీ వస్తది. ధరణి కూడా తీసేస్తమంటున్రు. అట్లయితే మళ్ల పట్వారీల వ్యవస్థ వస్తది. తెలంగాణ రాక ముందు ఉండే పరిస్థితిని రైతులు మళ్లీ ఎదుర్కోవల్సి వస్తది. కేసీఆర్ సారుకు వ్యవసాయం గురించి తెలుసు కనుక, రైతుల కష్టాలను చూసినోడు కాబట్టే 24గంటల కరెంటు ఇస్తున్నడు. 24గంటల కరెంటు ఇస్తున్న కేసీఆర్ సారు వెంటనే రైతులందరూ నడుస్తరు.

- కప్పల బుచ్చన్న, రైతు, కొరండపల్లె(ధర్మపురి)

భూములకు భద్రత ఉండుడు..

కాంగ్రెసోళ్లు ధరణిని తీసేస్తే భూములకు రక్షణ ఉండదు. అప్పట్లో భూములు రిజిస్ట్రేషన్ల చేసుకోవాలంటే ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి కాళ్లు అరిగేటియి. కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక రిజిస్ట్రేషన్లు, మ్యూటేషన్లు త్వరగా జరుగుతున్నాయి. ఈ ధరణితోనే రైతులకు ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలు త్వరగా అందుతున్నయి. ముఖ్యమంత్రి 24 గంటల కరెం టు, సాగు నీరు, పెట్టుబడి సాయం కింద రైతుబంధు, సల్పిడీ విత్తనాలు, ఎరువులు సకాలంలో అందడంతోనే పంటల దిగుబడి పెరిగింది. వ్యవసాయ భూముల ధరలు కూడా పెరిగినయ్. కాంగ్రెసోళ్లు అధికారంలోకి వస్తే ధరణి తీస్తే.. భూములకు రక్షణ కరువై రైతులు పండించి పంటల దిగుబడి తగ్గుతుంది. వ్యవసాయంపై ఆధారపడి బతికే కుటుంబాలు మళ్లీ ఆర్థిక ఇబ్బందులు పడి ఆత్మహత్యలు చేసుకోవాల్సిన పరిస్థితి వస్తది. అందు కే మళ్ల మేం కారు గుర్తుకే ఓటేస్తం. కేసీఆర్ సారే సీఎం అయితడు.



- చిట్నేని జగన్‌రావు, రైతు, కల్లూరు(కోరుట్ల రూరల్)

ధరణి తీసేస్తే రైతుబంధు డబ్బులు ఎలా వస్తయి

తెలంగాణలో ధరణి వచ్చినంక రైతులకు పూర్తి భరోసా దొరికింది. అక్రమంగా ఒకరి భూమిని మరొకరి పైరు మీదకు మార్చడం లాంటి చర్యలకు అడ్డుకట్ట పడింది. గతంలో కాంగ్రెస్ పాలనలో భూముల వ్యవహారం అస్తవ్యస్తంగా ఉండేది. తెలంగాణ వచ్చినంక సీఎం కేసీఆర్ తెచ్చిన ధరణితో మా భూములు భద్రంగా ఉన్నాయి. రైతుబంధు డబ్బులు మా ఖాతాలో జమవుతున్నాయి. మళ్లీ రైతులను ఇబ్బందులుపాలు చేసేందుకే కాంగ్రెసోళ్లు ధరణి తీసేస్తామంటున్నరు. ఇట్లయితే రైతుబంధు డబ్బులు ఎలా వస్తయి. కాంగ్రెసోళ్లకు గుణపాఠం చెబ్తాం.

-కొమ్మెర భూపతిరెడ్డి, రైతు గునుకులపల్లి(చిగురుమామిడి)

రాత్రింబవళ్లు బాయి కాడనే ఉండాలె

వ్యవసాయంపై అవగాహన లేక కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నరు. మూడు గంటల కరెంట్ ఇస్తే నీళ్ల అందక వేసిన పంట మొత్తం ఎండిపోతది. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టాలంటే ఖర్చుతో కూడుకున్న పని. ఇప్పుడు మళ్ల మూడు గంటల కరెంట్ ఇస్తే రాత్రింబవళ్లు బాయిల కాడనే ఉండాలి. కాంగ్రెసోళ్ల మాటలను రైతులు నమ్మడం లేదు. వాళ్లతో ఏ పని కాదు. రైతుల కోసం కేసీఆర్ సారు ఎన్నో పథకాలు తెచ్చిండు.సారు వస్తేనే రైతులంతా సంతోషంగా ఉంటరు.

-నంగసల్ల శ్రీనివాస్, జాఫ్లానగర్, (కరీంనగర్ రూరల్ మండలం)

దరిదాపులకు కూడా రానివ్వద్దు

తెలంగాణలో రైతులకు 24 గంటల ఉచిత కరెంటుతో చాలా ప్రాధాన్యత ఉంది. పుష్కలంగా నీరున్నందడంతో బంగారం లంటి పంటలు పండిస్తున్నం. తెలంగాణ దేశానికి అన్నపూర్ణగా ఆవిర్భవించడం గర్వకారణం. నిరంతర కరెంట్‌తో కష్టాలు తొలగినయ్. ఈ సర్కార్ రైతులకే కాదు, వ్యాపార, వాణిజ్య పర్లాలకు అండగా నిలుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా ముందుకు తీసుకపోతున్నది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ ఎనుకటిలెక్క అంధకారమే..అందుకే కాంగ్రెస్‌ను అధికారానికి దరిదాపులకు కూడా రానివ్వద్దు.

-శనిగరపు దామోదర్, రైతు (పూజారాబాద్‌టౌన్)

కాంగ్రెసోళ్లు ధరణి తీస్తమంటున్రు.

ధరణి తీసేస్తే మళ్ల పటేల్, పట్వారీల చుట్టూ తిరుగాలే. దళారుల రాజ్యమొస్తది. అప్పట్లో పట్వారోళ్లు ఒకల భూములు ఇంకొకలకు రాసేటోళ్లు. దీంతో ఊళ్లలో పంచాయిలయేటియి. భూముల కోసం కొట్టుక సచ్చినోళ్లు కూడ ఉన్నరు. కేసులు, కోర్టుల చుట్టూ తిరిగేటోళ్లు. కాంగ్రెసోళ్లు మళ్ల గసోంటి వ్యవస్థ తీసుకొస్తమంటున్రు. కేసీఆర్ సార్ తెచ్చిన ధరణి మంచిగుంది. ధరణితో పది నిమిషాల్లో రిజిస్ట్రేషన్లు అయితున్నయి. ఎనకటి లెక్క ఆఫీసుల చుట్టూ తిరుగుడు లేదు. మన వేలిముద్ర పెడితేనే ఇంకొకరికి పట్టా అయితది. మనకు తెలువకుండా ఏం పని కాదు. కాంగ్రెసోళ్లు ధరణి తీసేసి భూమాత పోర్టల్ తెస్తరట. అందులో కౌలుదారు కాలమ్ , అనుభవదారు కాలమ్ పెడుతరట. అట్లంటే మళ్ల ఒకరి భూములు ఇంకొకరికి రాసుడైతది. మళ్ల పాత రోజులు వస్తే భూములకు భద్రత ఉండదు. అందుకే రైతులే కాదు.. కాంగ్రెసోళ్లను ఎవరూ నమ్మరు. కేసీఆర్ సార్ అన్ని రకాలుగా మంచిగా చేస్తుండు. చెక్‌డ్యామ్‌లు కట్టడంతో నీళ్ల సౌలత్ బాగా పెరిగి పంటలు కూడా మంచిగా పండుకున్నయి. బీఆర్ఎస్ ప్రభుత్వం 24 గంటల కరెంట్ ఇస్తుండడంతో మాకు రండీ లేకుండా పోయింది. కేసీఆరే మళ్ల ముఖ్యమంత్రి కావాలి.

-కొమిరే లావణ్య, మహిళా రైతు, చెర్లభూత్కూర్ (కరీంనగర్ రూరల్)